ఆంధ్రభూమి వివిధ వార్షికాంశాలు

ఆదివారం 19-1-1964

సీరియల్ నవల:

రంగపతి

(గతవారం తరువాయి)

రంగవతి ఇంట్లో ఈవేళ వచ్చేందు దాటినా ఎవరూ భోజనం చేయలేదు మళ్రమ్మ మార్యాతమ్ము. వందనం అరుగుమీద కూర్చున్నారు రంగవతి కల్యాం ముందు పెట్టుకుని చూస్తున్నాడే గాని కల్యం ఆడటం లేదు మళ్రాదేవమ్మ జపం చేసుకొంటూంది తమ దొడ్డిని దొంగలుకాకుండా ఎన్నివళ్ళ ముంచి కాపాడింది ఆ కుక్క! చేదాకుక్క లేదు చాలా దారుణంగా చచ్చిపోయింది పోతరాజు దొడ్డి వాళవాటికి బహుశా ఇది కాదు కావచ్చు.

"ఎంతమంచికుక్కే బాబ్బా! దాన్ని దంపదానికి ఆ పాపిష్టివాళ్ళకు నోరు లెలా వచ్చిందాయో" అన్నది మార్యా తమ్ము.

"మూతి మీద కొట్టాడట వాళ్ళ మూతి విరిగిపోను" అన్నది మళ్రమ్మ

వందదానికి కళ్ళచెట నీళ్ళు కొట్ట కొట్టా కారిస్తే, రంగవతి ఇక కల్యాన్ని ఆడించలేక పోయాడు కల్యాంచుంచి లేచి "అమ్మాయీ! ఆ తుడుగుడ్డ ఇటు ఇవ్వు" అన్నాడు రంగవతి ముఖంమీద దైన్యం. రౌద్రం, అవమానం ఎన్నో భావాలు తాండవించుతున్నై "ఇప్పుడెక్కడికే బాబ్బా" అన్నది మళ్రమ్మ "ఎక్కడికీ లేదులే మీరు భోజనం చేయండి జేవిస్తుదే వస్తాను" అటూ రంగవతి ఊళ్ళోకి బయలుదేరాడు. అయమ్మ ఇప్పుడెక్కడికీ వెళ్ళవద్దు అని చెప్పు"అని మళ్రాదేవమ్మలో పల్లుంచికే వేసింది, కాని రంగవతి ఎవరిమాటా వినిపించుకోలేదు వేగంగా గుళ్ళమీదికి పోయాడు అక్కడెవరూ లేరు పేరుగా ఇదేరిపాపిడి దగ్గరకు వెళ్ళాడు. అక్కడ ఏదో చిన్నవళలా టిది జరుగుతూంది. ఉన్నమునలబు పెదమునలబు ముకారీ వెళకేళం ఎదరో జారులుతీరి కూర్చు వ్వారు రంగవతి పళావరి వాళ్ళముందుకు వెళ్ళి నుచున్నాడు ఆయన చుచిత్తివిల్లా ఎర్రగా మండిపోతున్నై, పైన తుడుడ్డతప్ప ఏ అల్పాదనమూలేదు విగిచి ఉన్న అయన ముదువలి కండరాలు కొండరాతి కల్యంమీది మదుమారుతున్న గుర్రాలా తేలుతున్నై. రెండుకాళ్ళూ బిగబట్టిన పాదాలమ భూమి భరించలేపోతు దాదన్నట్టు అణగి ఉంది వల్లనీ తెల్లనీ చిన్నా పెద్దా మోడు వెర్రుకల్తో గిడపకారిన అయనె తిమీద పడుతున్న మధ్యాహ్నపు సెడదక్కిన మీదపడి నీరసమైపోతున్న మనక పెన్నెలలాగా ఉంది. అతని శరీరం మండి చెమటబొట్లు దిగజారుతున్నై అతడు కళం విగించి "ఏం పెద్ద రెడ్డీ కుక్క లెమిచేసిన్నై? కుక్కల్ను కూడా లంపేస్తున్నారు" అన్నాడు

వాళ్ళేమీ మాటాడలేదు

"కుక్కను చంపితే మీకుపీరుతుంది కుక్కల్ను చివరకు దొంగలు కూడా తంపరు అలాటి తుచ్ఛమైన పని ఆడాడు మేదినిపురంలో జరిగింది మీరంతా ఏంచేస్తున్నట్టు

ఈ మాటకు కూడా పెద్దరెడ్డి ఏమీ బదులు చెప్పలేదు కాని పెద్ది మునిపబు "కుక్క చెడుచుచ:పాడే బుద్ధిలేనివాడు? కుక్కల్నెవరు చంపుతారు" అని దీర్ఘం తీశాడు.

"చ:పారు గాబట్టే అడుగుతున్నాము. ఇవ్వాళ కుక్కమచంపిన వాళ్ళు రేపు మనిషినైనా చంపుతారు గదా."

"మనుషుల్నెందుకు చంపుతారే, నీ దుంపతెగ్గూరంగాని అన్నాడు పెద్దరెడ్డి,

"పెద్దరెడ్డీ! మనిషికి లేదు గొప్పతనపు కుక్క మీరు మనిషిని చంపితే పహించేవాణి కాని పోరులేని కుక్కను చంపి ఎత దారుణపాత్మ చేశారు! ఇది కేసు పహిం చలేక పోతున్నారు."

"సహి చలే పోతే మీరు కేపేది మాత్రం ఏముంది రంగపతిగారూ!" అన్నాడు చిన్న మునిపబు రంగవతి కెత తిన్న అలోతులా రంగెపేశాడు

"ఏమంటున్నావు మనబూ; పహి చి కేపేది ఏమీలేదు" అంటుండగానే వెకిళేళం అడ్డుకుని:

"ముపలి రంగవతిగారూ! ఒక్క కుక్క కేమిటి! మాకు అడ్డువస్తే వంద కుక్కల్నైనా చంపుతాం." అని గట్టిగా అరచాడు

"ఆ ఏమంటున్నావురా వెంకటేశం మళ్ళీ ఆ మాటఅమా చెబుతాడు'

"మళ్ళీ అంటున్నాను వందకుక్కల్ను చంపుతాం"

"ఏంరా నేను మాట్లాడుతుంటే అడ్డుపడుతావా? ఎవరు కుక్కల్ను చంపుతారు? ఎవరు చంపుతారు? ఎవరు చంపుతారు? ఎవరు

ఆంధ్రలో ప్రకృతి వైద్యం చరిత్ర

(శేష పేజీ తరువాయి)

మలి భార్యనుడుగారు శ్రీమతి జ్ఞానాంబ గారు స్వార్థరహితులై వ పిదవ శ్రీ వై. డా. శ్రీ రామకృష్ణయ్యగారిని; శ్రీ ఏ. హెచ్. శాస్త్రిగారిని పట్టి లోపభూయిష్ఠంగా తీసికొనడమైనది ఈ ట్రస్టు తరువున సుమారు 50 గ్రంథములు ప్రచురి వడి ఈ ఉద్యమాన్ని ఆంధ్రప్రదేశ్‌లో మూల మూలలకు వ్యాప్తిచేయడమైనది ఈ గ్రంథ రచన భారము ఆచార్యపుల్వా వెంకటరామయ్యగారే గత 40 సం॥ల నుండి వహిస్తూవచ్చారు వీటి ప్రచురణ భారం శ్రీ అయ్యంగి వెంకట మణయ్య గారు వహించారు. శ్రీ ఆచార్య పుల్వా వెంకటరామయ్యగారి వాయుశక్తము వలే ఆంధ్రలో ప్రకృతి ఉద్యమ వ్యాప్తి జరుగుతున్నది.

ఆంధ్రప్రదేశ్‌లో పనూల గ్రామాలకు పోయినా ప్రకృతివైద్య గ్రంథాలు ఒకటో ట్టి, ఎనిమిదవ్వా పహాయంతో ఫలాపేక్ష లేకుండా నిస్వార్థంగా సేవ చేస్తున్న అనేకమంది మహానుభావులు కనిపిస్తారు.

ఆంధ్రలో బాపుజీ స్వాస్థ్యస్వావలంబన ప్రకృతితో ఆశ్రమ పద్ధతులతో జరుపుచున్న రిజిష్టర్డు సంస్థలు.

1. ప్రకృతి ఆశ్రమం, విజయవాడ, డా॥ యస్. శ్రీనివాసరావు

2. ప్రకృతి ఆశ్రమం, నీలాపురము డా॥ శిష్టా దక్షిణామూర్తి, డా. జి తిరుపతిరావు.

3. సూర్య ప్రకృతిఆశ్రమ, కాకినాడ, తూ॥ గోదావరి జిల్లా, డా. శ్రీ వేగిరాజు వెంకట్రామరాజు.

4. శ్రీ రామకృష్ణ ప్రకృతి ఆశ్రమం, భీమవరం డా॥ స్థానం పార్థసారథి, సం॥ గోదావరిజిల్లా, డా॥ కె ఆదినారాయణ శర్మ.

5. ఆరోగ్య పదకం, పటమట-కృష్ణా జిల్లా, డా. నాగేశ్వరరావు ప్రో. వి రంగా

6. ప్రకృతి ఆశ్రమం, కంకిపాడు-కృష్ణాజిల్లా, డా. కొల్లి రంగదాసుచౌదరి.

7. ప్రకృతి ఆశ్రమం, పెనుకులూరు-కృష్ణాజిల్లా, డా. శ్రీరామచంద్రమూర్తి.

8 ప్రకృతి చికిత్సాలయము, కడప, డా. బి అన్నపూర్ణాదేవి. డా. మనోహర్.

9. శ్రీ కస్తూరి బా ప్రకృతిఆశ్రమం, కర్నూలు, డా. రత్నమాణిక్యాంబ.

10. ప్రకృతి చికిత్సాలయము, అమీరు పేట, హైదరాబాదు, డా॥ జి వెంకట్రావు, డా॥ వి. విజయలక్ష్మి.

11 గ్రామీణప్రకృతిచికిత్సాలయము, శివరాంపల్లి-హైదరాబాదు 6, డా. జి. వి రామదాస్.

ప్రకృతి చికిత్సాలయం తమ్మదపల్లి-వరంగల్ జిల్లా డా. వి. హెచ్. గోవిందరాజులు.

భారత దేశములో ప్రకృతి వైద్య విధానాన్ని ఒక చికిత్సా పద్ధతిగా గుర్తించి శ్రేయస్సు కూడా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువారే దక్కించింది సుమారు గత 10 సం॥ల నుండి మూడు సంస్థలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సహాయంచేస్తూ వచ్చింది నాటి సంక్షిప్త చరిత్ర ఈ పంక్తులలో చెప్పడం అవసరం.

శ్రీ రామకృష్ణ ప్రకృతి ఆశ్రమం భీమవరం

వైద్య రాజ వేగిరాజు కృష్ణంరాజు గారు ఈ సంస్థను 1937 లో స్థాపించారు బాపు జీ కన్న కలలను అనుసరించి గూడవల్లి నరసింహం, చుట్టూ ఉండమైన కొండలచేత పరిపేష్టింపబడి పుండియిది. ఈగ్రామాన్ని చేరాలంటే లోయిలసాగర్ ఆనే అత్యంత సుందరమైన అనకట్ట మీదుగా వెళ్ళవలసి ఉంటుంది. ఈ అనకట్ట తూర్పుగట్టు కాలువకు మూడుమైళ్ళ దూరంలో ఈ గ్రామం ఉంది

ఈ గ్రామంలో చిన్నచిన్న చెఱువులు చాలా వున్నాయి ఒకచెఱువు చాలా సంవత్సరాలక్రితమే గట్టులెగి పాడయిపోయింది ఈచెరువు ఒక్కటే 50 ఎకరాలపొలాలకు నీటిని అందజేస్తుండేదిట ఈ చెరువును బాగుచేయడం చాలా కాలంపాటు గ్రామస్థులకు సాధ్యము కాలేదు. అంతకాలం యిది అలా మరమ్మతులేక పుండిపోయింది. ఒకసారి దళపతులు, గ్రామీణ స్వచ్ఛంద సేవాదళ సభ్యులు, గ్రామంలోని పెద్దలతో ఒక సమావేశాన్ని ఏర్పాటుచేశారు. మన ఉత్తర పరిపాద్దులలో జరిగిన దురాక్రమణ కారణంగా దేశం ఒక్కసారిగా చైతన్య వంతమైందనీ ఈ దురాక్రమణను ఎదుర్కొనాలంటే మన సాధనసంపత్తులను అటువైపుగా మళ్ళించాలనీ, రైతులు అధికోత్పత్తికి ప్రయత్నించాలనీ గ్రామ పెద్దలకు తెలియజేశారు. జిల్లాఅభివృద్ధి అధికారికూడా యీ సమావేశానికి హాజరయ్యారు. గ్రామంలోని పాడయిపోయిన చిన్నచిన్న పనులను జాగు పరిస్తేగాని ఆధికోత్పత్తి సాధ్యం కాదని వీరు గ్రామస్థులకు వ్యక్తంచేశారు.

మధ్యలో ఒక రైతులేని కొండాపూర్ లో పాడయిపోయిన చెరువు ఒకటి వుందనీ యిది యాభై ఎకరాలకు నీటిని అందిస్తుందనీ, గ్రామస్థులంతా అంగీకరిస్తే దీన్ని బాగుపరచవచ్చునీ అన్నాడు. దీన్ని బాగుచేయాలంటే అనేక వ్యయమైన పనేమీ కాదు ఇసుక, రాళ్ళు యిందుకు కావాలి ఈ చెరువుగట్టును బాగుచేసే కార్యక్రమాన్ని దళపతులు గ్రామస్థులు చేపట్టుకొన్నారు. అదే యిందుకు అవసరమైన రాతిని కూడా గ్రామం పుచితంగా యిస్తామని మరికొందరు రైతులు వ్యక్తంచేశారు ఆ తరువాత ఒకరి తర్వాత ఒకరుచేరి గాంధీ స్మారకనిధివారు ఈ పథకానికి పనచ్చు తమకు రు 2,500లు ఇచ్చి సహాయపడుతున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు అదే కష్టంమీద రు 500లు సహాయం చేశారు. కాయలసీమలో నిష్ణాతులుగా పనిచేస్తున్న ఈ వైద్య సంస్థకు ప్రభుత్వం సహకరించడం అవసరం. ఇచట స్త్రీలకు పురుషులకు ఉచితంగా యోగాసన శిక్షణనిచ్చు ఏర్పాటుగలవు శివరాం గారి తరువాత వచ్చినటువంటి జిల్లా కలెక్టరు శ్రీ గోపాలకృష్ణన్ ఐ.ఎ.ఎస్ గారు ఈ పథకానికి ఎంతో సహకరించారు చిత్తూరు జిల్లాలోనున్న పెనుకొండ మన ఆంధ్రప్రదేశ్‌లో నెలకు రు 80లు వంతున సహాయం ఇచ్చుటకు ప్రారంభించి క్రమేపి నెలకు 1000 ప్రస్తుతం సహాయం చేస్తున్నారు

కేంద్ర ప్రభుత్వ సహాయంతో గత 4 సం॥ల నుండి మధుమేహ రోగంపై ఇచ్చట రిసెర్చి జరుగుచున్నది గాంధీ స్మారక నిధి వారు గత సంవత్సరం నుండి సహకరిస్తున్నారు వారి సహాయంతో ఇక్కడ విద్యార్థులకు రెండు సంవత్సరముల డిప్లమా కోర్సులో శిక్షణ ఇవ్వబడుచున్నది

ఈ చికిత్సాలయము తరువున యోగాసన శిక్షణ కేంద్రం పిఠాపురాదులోను, హైదరాబాదులోను ఉచితంగా నడుపబడుచున్నవి ప్రకృతి చికిత్సాలయము వదుకలపాడు గ్రామీణ ప్రకృతి చికిత్సాలయము వదుకలపాడు

1. శ్రీ పుష్పాడ పేర్రాజు, కామారు పల్లెను గోదావరిజిలా
2. శ్రీ పాలవర్తి కరకి పాలావు వేటపాలెం, గుంటూరు జిలా
3. శ్రీ ఆచార్య పుల్వా వెంకటరామయ్య శివశంకర పురము విజయవాడ
4. శ్రీ శిష్టాదక్షిణామూర్తి పిఠాపురం
5. శ్రీ డి వరిని పాలాజు, జగన్నాధపురము

ఈ మహామహులవల సహాయంతో వారి అమూల్య అనుభవాన్ని విజ్ఞానాన్ని ఉపయోగించుకొని ప్రభుత్వ ఒక కళాశాల స్థాపించిన ఎడల వారి జీవిత కాలంలోనే ఒక మహాకావ్యాన్ని జీవిత కీర్తి ప్రకాశానికి దక్కగలదు.

ప్రభుత్వం చేయవలసిన కృషి

1. 4 సం॥ల డిగ్రీ కోర్సు. 2 సం॥ల డిప్లమా కోర్సులతో పాటుగా కళాశాల స్థాపించి ప్రకృతి చికిత్సా విధానంలో శిక్షణను ప్రోత్సహించాలి.

2. ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని మిగిలిన అన్ని సంస్థలకు అందజేయడమేగాక సహాయం ఆశించేరీతిగా పెంచాలి

ప్రకృతిజీవనం, చికిత్సలు యోగాసనాలకు సంబంధించిన సాహిత్యాన్ని ప్రచురించి ప్రజలతో స్వాస్థ్యస్వావలంబన ప్రకృతిని పెంపొందించాలి. తీరా అట్టి ప్రచురణ కార్యక్రమం తెస్తున్న సంస్థలకు సహకరి ంచాలి

గ్రామ సేవికులు, గ్రామ సేవకులకు ఇచ్చు శిక్షణలో ఈ వైద్య విధానాన్ని చేర్చి గ్రామ ప్రజలలో నిరోగ జీవనం, తమంతట తాము చికిత్సలు చేసికొనగల శక్తి పెంపొందించాలి.

రంగపతి

(శేష పేజీ తరువాయి)

చెప్పమా రంగపతి "ఆ మంచం కొంచెం అరుగుమీద వాల్చి ఒక దిండుపెట్టండమ్మా' అన్నాడు. దిండు పేళారు "ఎక్కడికెళ్ళివస్తున్నారు బాబూ" "అంటూ మళ్ళదమ్మ రంగపతి శరీరమంతా ఒత్తి వేణ్ణీళ్ళతాపు ఇచ్చింది. ఏవేళో వరకు పట్లు వేసింది రంగపతి ఆదోరణమైన స్వర తో అన్నాడు: "ఇది పట్లజుత్తగేది కాదమ్మా! ఎందుకు వృథాగా శ్రమ పడతావు"

— వయటినించి శ్రీధరుడు "కాత ఎక్కడున్నాడు! కాత ఎక్కడున్నాడు" అంటూ గబగబా వచ్చాడు.

"ఏం ఎందుకురా" అంటూ రంగపతి మంచంమీదనుంచి మూలిగాడు

"ఏమే కాతా! నీవు వెంటేలేకుండా పళ్ళు ఊడగొట్టావటగా అంటేగా వాలి పెధవకు ఒళ్ళి కౌడిముంజాకొడుకు మంచిపని చేశావు బరెగాని నీవు పడుకున్నావేమే" ని కాత శరీరభాగాలు అత్యతతో పరిశీలించాడు

"నాదెయ్యి. కాలువడిపోయి దిరా. పెనవేసి నొప్పిగాటూటాపోమో మళ్ళి లేవలేకపోయాను"

"ఇది నిజమేలా కాతా! నిజంగానే నీవు పడిపోయావా మరి పాటి మీద బాళ్ళు ఇట్లా ఇంటున్నారేం వాళ్ళంటున్నారూ 'నీవు పడిపోవాలనే పడిపోయావట' నీవు ఇందాక చెమిందంతా చాటకమేనట ఇదానీవేనో అనుకుంటున్నారే"

"ఏమన్నా అనుకుంటూ మనమేం చేసేవా ఇప్పుడు ఈ ఊరిబాళ్ళకు అంతా తలకి దుబుగా నే కనిపించుతుంది. నేను బాటకమాడుతానటరా? నేను బాటకాలాడితే వైద్యుడిగా బాకు డెవైద్యయేళ్ళు నిండుకాలాయటరా, నేను డెవైద్యయేళ్ళు వచ్చిందా కాయే బాటమూ అడలేదురా? ఈ డవైద్యయేళ్ళ నుంచీ దేశమేమీ మారాలేదు ఈ ఐదేళ్ళ నుంచీ చూశావు కాతూ! హఠాత్తుగా ఎక్కణ్ణుంచో బిళ్ళపిటుగా కిందకు పడ్డట్టు దేశ. ఎంత మారిపోయిందో! ఈ ఐదేళ్ళ నుంచీ నేనిచ్చే మందులకు రోగాలు వయసుగాపటంలేదు ఈ ఐదేళ్ళ నుంచి నా మందులు ఘాటుగా ఉంటున్నాయట ఈ ఐదేళ్ళ నుంచే ఊళ్ళోకి ఇంగ్లీషు డాక్టరు వస్తున్నారు; ఈ ఐదేళ్ళ నుంచి ఊళ్ళో పెద్దవాడు అంటే గౌరవం లేకుండా పోయింది కాంతూ! ఈ ఐదేళ్ళ కాలంలో దేశంమీద ఏమైనా తుపాను వీచిందిరా" అన్నాడు రంగపతి కొంచెం జిజ్ఞాసతో

"కాతా! ఐదేళ్ళనుండే ఏదో మార్పు వచ్చినటు నీకు తెలిసింది. కాని పంద యేళ్ళకాలే ప్రపంచంలో ఒక పెద్ద తుపాను వచ్చింది ఒక దేశంలో 20 యేళ్ళ పాడు ఒక తుపాను వస్తే, పాత రాజ్యాలపోయి కొత్తరాజ్యం వచ్చింది నీవూ, నీ మందులూ పాతవనే నంగతి మేదినీపురం ప్రజలు విన్న మొన్న నే కథా తెలుసుకున్నారు. ఒక తుపాను ఎక్కడోపుట్టి ప్రపంచంలో ఒక మారు మూలన ఉన్న ఈ చిన్ని గ్రామంమేదినీపురంలోకి ప్రయాణం చేయకా నీ నూరేళ్ళ పటి దమకో ఆ తుపాకుకు పాతనమ్మకాలు పాత ఆధారాలు పాత విలువలూ ఎన్నో కూలిపోయినై పాత రాజ్యాలుపోయి కొత్త రాజ్యాలు వచ్చినై పాత బురుజులు పోయి కొత్త మేడలు వచ్చినై పాత బురుజులు పోయి కొత్త బుర్జులు వచ్చినై పెనుగటి వ్యాపారాలు పంటలు చదువులు మనుషులు రోగాలు, మందులు అన్నీ మారిపోయినాయి అన్నీ మారిపోయి కాయి కాకా!"

"అక్కడ మునలిబాళ్ళు వయస్సు వాళ్ళుగా మారిపోయారట్రాళంతూ?"

"అక్కడ మునలిబాళ్ళు ఉన్నారు గాని వాళ్ళనెవరూపట్టించుకోరు.ఒక వేళ మునలిబాళ్ళు ఉన్నా వాళ్ళు వయస్సు వాళ్ళ పనిముట్లు మీద పనిచేయాలి నీవు చేస్తావా చెప్పు. రథస్యామీటరు మీద అంకెల్ని చూచి నీవు మందివ్వ గలుగుకాకా?"

ఊహుం నేను బాడిచూచి చెపుతాను"

"అదువల్లే నీవు చెప్పేదంకా పాతదై పోయింది కాకా!"

"కాదే పాతదై పోతే ప్రపంచమే పాతదై పోతుందిరా"

"ఔను కాకా వప్రపంచమె పాతదై పోయింది" నీవు విన్నావో లేదో కాని రైతులూ కూలీలు రాజ్యం చేస్తున్నారు ఒక దేశ లో"

"రైతులూ కూలీలు రాజ్యం చేస్తున్నారా?! ఒకిడి. రైతు లెక్కడన్నా రాజ్యం చెస్తారటరా?"

"అంతె. దుకు? ఇప్పుడు నీవు చూట్టం లేదుకే ఇదివరకు ఈ ఊరు మీద పెత్తనం ఎవరిదు దేది మీది మీ ముత్తాతలదేగా! ఇప్పుడు ఊళ్ళో సాగుతున్న కీచులాట ఏమిటి ?"

"అదంటరా కాంతూ! ఈ పెత్తనం చిన్న మువనలు కాకెయ్యాలను కుంటున్నారా ఏమిటరా !"

ఔను, చిన్న మువనలు లాంటి వాళ్ళె దరో కాకెయ్యాలనుకుంటున్నారు శ్రీధరమూర్తి పెత్తనాన్ని చిన్న మువనలు కాకేస్తాడు నీ పెత్తనాన్ని ఒంగోలు జాక్టరు కాకేస్తాడు. మా బాన్న వేలాడాన్ని ఓమువనరి ఫాదరీ కాకేస్తాడు"

"ఓరి పిచ్చి నిన్నాళ్ళే! అప్పుడది రైతు కూలీల రాజ్యమేలా అయి దిరా. చిన్న మువనలు రైతులూ ఒంగోలు జాక్టరు కూలి అటరా మివనరి ఫాదరు రైతు కూలీలా రైతు కూలీల రాజ్యమని ఈ దేళాన్ని ఎవరో మోవం చేస్తున్నారా"

"కాదులేవే! ఆ దేళ లో రైతులూ కూలీలే రాజ్యం చేస్తారు. నీవు చెప్పిన పద్ధతి అమెరికాలోది, ఇంగ్లండులోది ఇండియాలోది రష్యాలోకి వెళ్ళిచూడు అక్కడ రైతుకూలీలే పెత్తందార్లు"

"పాలం చెమకుపేశాడు రైతు వని చేమకువే వాడు కూలి ? కాళ్ళు ఇంకొకటి ఇంకొకటి చేస్తే ఇంకొకటి ఏదో అవుతారుగాని రైతులు, కూలీలు ఎలాఅవుతారా! మా పెద్దరెడ్డిని తీమకు వెళ్ళి అమాంతంగా ఈ దేశానికి రాజుగు దేశారమకో ఈ దేశాన్నంతా పెద్దరెడ్డి పాలించివేస్తాడా ? నీ బోటి వాడెవడో పళ్ళవ ఉంటాడంటావా! లేదంటావా!'

"ఉంటే మాత్రమేం అప్పుడు నేను పెద్దరెడ్డి చెప్పినట్టు చేస్తానుగా'

"పెద్దరెడ్డి పొలం సంగతే చెబుతాడు మిగతా సంగతి ఎట్లా చెబుతాడు."

"ఏదీ చెపితేనేం అక్కడ మాత్రం రైతులకు కూలీలకు మన దేశంలో లాగా ఆర్థిక ఇబ్బందులు లేవు. వాళ్ళు సుఖ జీవనం చెస్తున్నారు "

"అట్లా చెప్పు ఇప్పుడు నీవన్నది బాగున్నది దేళానికి కష్టించి పనిచేసే వాళ్లు రైతులూ. కూలీలు, కాబట్టి వాళ్ళు చేసిందానికి కూలి కూడా గిట్టడంలేదని దయదలంచి ఏ పుణ్యాత్ముడో కనికొద్దీ వాళ్ళతోటే రాజ్యం చేయిస్తాడు చూడు అని వంతం గట్టి ఉంటాడురా వంతం వంతమే నిజంగానే వాళ్ళతో రాజ్యం చేయిస్తాడా. ఒకిడి రైతులూ, కూలీలే అచ్చంగా ఎప్పుడూ ఏమీచేయలేరులెరా! వాళ్ళస్థితి మెరుగున పడితే బాగుండును రైతుల్ని గురించి అయ వ ఎంత పట్టుబట్టాడు అయితే ఆయన పేరేమిటిరా కాంతూ!"

"ఆయన పేరు మార్క్సు"

"మార్క్సు చాలా మంచివాడురా ఆయ్యే ఎంత జాలిగలిగినవాడు అయ్యా.... ఇదేమిటి వాతల తిరుగుతూంది. ఓరే కాంతూ! తలకొంచెం అదిమివట్టుకోరా ఓరే కాంతూ! మార్క్సు చాలా మంచి వాడురా నేను చచ్చిపోయిం తరువాత నా మాటలుగా మార్క్సుతో ఇట్లా చెప్పేం.

"మార్క్సు ఇప్పుడెక్కడున్నాడే చచ్చిపోయే అలవ్వై యేళ్లు అయింది"

"చచ్చిపోయిన్రా....అరెరె మార్క్సు గవకడుంటే ఇప్పటికి రైతులు ఎంతో బాగుపడేవాళ్ళు గదరా కాంతూ? మార్క్సు చచ్చిపోయాడు అయితే నేనెందుకు నేను చచ్చిపోతున్నా! ఆ దిందేది "

"ఏమిటి ఆ పిచ్చిమాటలు'' కాత పిచ్చిమాటలు నందనం విని "అమ్మా! అమ్మా కాత పిచ్చి పిచ్చి మాటలు మాట్లాడతున్నాడే" అని వాళ్ళమ్మకు చెప్పింది. కాత ఇంకా పిచ్చిమాటలు మాట్లాడుతూనే ఉన్నాడు సూర్యకాంతమ్మ సుభద్రమ్మ జోగన్న చలమన్న అందరూపచ్చి మాంచుచుట్టూ చేరారు.

"ఏమిటేవాన్నా ఏమిటీ"

"ఒరేయి మార్క్సు చచ్చిపోయాడట్రా! ఇక నేనెందుకు. నేనెందుకు చచ్చిపోతాను"

"ఏమిట్రా కంతూ! కాత ఇట్లా మాట్లాడుతాడు? శ్రీధరమూర్తిని పిలుచుకురావే సుభద్రా"

మళ్ళద వెళ్లి శ్రీధరమూర్తిని పిలుచుకు వచ్చింది శ్రీధరమూర్తి తలగడ వద్ద కూర్చున్నాడు రంగపతి శ్రీధరమూర్తిని అదోరకంగా చూచి

ఏమిరా శ్రీధరా! మార్క్సు చచ్చిపోయాడని నీకు తలుసురా!"

"ఆ చచ్చిపోయాడు

"మరి కాతో నెవ్వ లేదేం కాకా! అయ్యో! మార్క్సు చచ్చిపోయాడు, ఎంతపని జరిగింది "

"ఆ గొడవ నీకెందుకులేవే పడుకోక్కి

"గొడవవేమిటా !! పాపం మార్క్సు ఎన్ని మంచిపనులు చేశాడు మార్క్సు రైతుల్ను కాపులు చేశాడు మార్క్సు రైతు-ఇన్లను తెచ్చాడు మార్క్సు ఇంగ్లీషువేర్లు తెచ్చాడు. మార్క్సు వడ్లమాలు తెచ్చాడు మార్క్సు గ్యాసులెట్టను తెచ్చాడు అతడెన్ని పనులు చేశాడనుకున్నావు"

"ఇవన్నీ అతడు చేయలేదు లేవే నీద కాగోల"

"అతడే చేశాడురా ఇప్పటికీ దిస్తూనే ఉన్నాడు చచ్చి స్వర్గంలో ఉండికూడా మార్క్సు ఎన్నో పనులు చేస్తున్నాడు నీవు పిస్తోలు పట్టుకొని ఎందుకు తిరుగుతున్నావు? ఈ ఊళ్ళో కురుక్షేత్ర జాటకం ఎందుకు ఆడారు? మనకున్నను వెంకేళ్ళ గాడు ఎందుకు చ పాడు ఇవన్నీనీరంటి? ఇవన్నీ మార్క్సు చేయిస్తున్న పనులేరా! చచ్చి స్వర్గంలో ఉండికూడా మార్క్సు ఎంతవిప్లవ లేపుతున్నాడు ఒరేయి శ్రీధరా! నీవు ఈ ఊళ్ళోనే ఉంటే మార్క్సు ఇంకా ఏవేవో పనులు చేయిస్తాడు

నీవు ఈ ఊరువిడిచితణం వెళ్లిపోలేవు నాకు ఉరి పడుతుంది నా కేసు హైకోర్టుకు వెళ్ళింది నా కురి పడ్డదో ఈ ఊళ్ళోనాళ్ళు నిన్ను బతక నివ్వరు తతణం పో .... ఎక్కెలైనా పారిపో పోరా బాబూ ! పో"

అంటూ ఉండగానే రంగపతి కన్నుల మీద మగత క్రమించింది

శ్రీధరమూర్తి చిన్నాన్నకు పళ్ళాకు అదీ సర్ది ఇంటికి వచ్చాడు. అతని బుర్రలో ఎన్నో దుఃఖరమైన ఆలోచనలు ఉరయించినై పర్వతం లాంటి చిన్నాన్న పడిపోయాడు. ఆ మనిషిని చూచి ఊరు ఇంకా ఆగి ఉంది. రేపో మాపో కాపయ్యకు ఉరిశిక్ష పడవచ్చు అప్పుడు కాను ఉండటము చే గంభీరం కాదు చెలిగించిన కొండమీద కూర్చొనడం లాంటిదే జాలిని మదరాయలో చదివినే కాగుడును. దీనిలోపవ్రకాశమజాన్ను చెళ్ళినటపుతుంది. కాని తన చిన్నాన్నను వదలి పెట్టిపోతే ఎవరు చూస్తారు? నేను కూడా లేకపోతే ఈ దొడ్డి దిక్కు ఏమికాను ! నింపోద్రి కూడా రావడం లేదు అతడు బయలూ దడిని ఉండవచ్చు. ఎన్నో రకాలుగా ఆలోచించిశ్రీధరమూర్తి మధనపడ్డాడు

రంగపతి మూలన పడ్డాడనే వార్త ఊళ్ళో తెలియకుండానికి కొన్ని గంటలు కూడా పట్టలేదు రంగపతి పేమకుడే కాదిడి ఇళాళ శంకుడు వేరుకోవడం చూచి కాలవకట్టన నీళ్ళు తెచ్చుకుని రైతులు "మీకాత ఈవాళ ఎక్కడకు పోయాడయ్యా''అని అడిగారు. "మా కాత లేవలేని పరిస్థితిలో ఉన్నాడు ఆయనకు ఆరోగ్యం పరిలేదు' అని శంకుడు చెప్పాడు. ఆయన లేవలేక పోవడమేమిటి? ఆశ్చర్యంగా ఉంది రంగపతిగారు లేవలేదంటే ఇంకో మగవాడెవడులేచి తిరగ్గలడు" "వృద్ధాప్యం వచ్చిందిగాబోలు' అని ఒకడన్నాడు "వృద్ధాప్యం గంటల మీద వస్తుందా యేమిటి ? విన్న తిరిగిన మనిషి ఇవ్వాళ ఎందుకు తిరగడు. ఇలా శంకుడి ముఖాన అడరూ అన్నవారే ఆ చెప్పుకున్న వాళ్ళలో ఏ ఒక్కరూ వచ్చి రంగపతిని చూడలేదు. మరి దగ్గర వాళ్ళు మా కాత్రం వచ్చి పలకరించి పోయారు. రంగపతి ఇంట్లో ఏ కొంచెం వ్రమాదం జరిగినా గుంపులు గట్టి వచ్చి చూడటమనం ఈ వేళ ఎందుకు రాయ? మామూలుగా మనుషులు వస్తూ పోతూ ఉన్నప్పుడు ఎవరూ పట్టించుకోరు కానప్పుడు అందరూ ఆలోచిస్తే వాళ్ళే ఫలానావాడు వచ్చాడు ఫలానా వాడు రాలేదు. అని సుభద్రమ్మ సూర్యకాంతమ్మ రాని వాళ్ళను గురించి అడవలిగా మనస్సులో చెప్పుకొని బాధపడ్డారు.

కాగా గాఢంగా నిద్రపట్టిన రంగపతికి ఆలోచన ఎవరూ లేవలేదు. ఆయన కదలకుండా పడుకున్నాడు గురక పెట్టి నిద్రపోతూనాడు మనుష్యుల్ మనుషులో ఆయన హంస తేలిపేలిపోయింది ఆయన ఒంటిగదిలకు ఒక కళకన్నాడు కలమంచి ఇప్పుడే తెరుకుటయిప్పుడు పడమటి వైపు మంచి ఏవో మంగళ వాద్యాలు వినిపించినై దూరదూరాన మ్రోగినవ కాండోళ్ళు నవాయిలు మెల్లమెల్లగా తన వీధి మొగదల వరకు వచ్చినట్టని పించింది. జ్ఞట్ట వెలుతురు చీకట్లో వించి కర్రలు కర్రలుగా పాగి తన గుమ్మం దాకా వచ్చి తాను పడుకున్న మంచం మీద పడుతున్నై వక్కల్ వాళ్ళిన మంచం జాలాకు నీనిడలు ఒళ్ళొక్కటి చాటుకులాటుగు జరిగి పోతున్నై "ఏమిటి ఈ మేళాలు" అన్నాడు. మహాదేవమ్మకు పెండ్లి ఊరేగింపు' అన్నది అమె మహాదేవమన పక్క పడి కూర్చుని ఉంది "పరిపెళ్ళాయి అన్నాడు' రంగపతి వంగమేళకొడుకువ పెళ్ళి అన్నాడు

'వంగమేళం కొడుకుం పెళ్ళి అతని నుంచి గేటు వద్ద మేళాలు ఆగిపోయాయా?

"ఆగలేదు''

'ఆగలేదా!'

"ఇప్పుడేంటి! ఈ యేడు మన దొడ్డి ముందు పల్లకీలు కూడా ఆగలేదురా "

'దొడ్డి ముందు పల్లకీలు కూడా ఆగటంలేదా?'

వంగమేళం కొడుకుపెళ్ళి రంగపతి గేటుముందు పల్లకీ కూడా ఆగలేదు వంగమేళం ఎవడు? వాడి కొడుకు ఎవడు? వంగమేళం కొడుకు- అప్పుడు ఎవిమిదో యేడులాపు ప్రతుకుల మర్మం ఉన్నాడు. అందరూ ఆళ పడుకున్నారు రంగపతి అలాంటివాళ్ళ వాలుగు రోజుల్లో పడిపోతే ప్రాణ పోవచ్చు అని వ్యవహారిస్తున్నాము ఈ రెండిటిలోను ఏకాంకికకు అంతస్పూర్తి ఎక్కువ అవసరము

ఏకాంకికలో కథాహాలం ఎత అవసరమో పేరుగా చెప్పనవసరం లేదు కౌతూహల విహీనమైన సాహిత్యం నిస్సారమై ఆకర్షణ విహీనమగు పనటలో మాత్ర సందేహం లేదు నవల కథానికలు కూడా వారిమైన కుతూహలం కలిగి నవిగా లేకపోయిన ఎంతో ప్రభావహీనముగా కనబడతాయి. నవల, కథానికలయందు కుతూహలము ఇత అవసరమైన దృష్టిశాస్త్రమైన వాటకం. ఏకాంకికలయందు కుతూహలం యొక్క అవసరాన్ని గురించి వేరుగా చెప్పనవసరంలేదు మంచి ఏకాంకిరచయిత అయినా గుడా అంటే కథాపరికల్పనలోను పాత్రపోషణలోను, ఆశ్చర్యతలోను రంగస్థలకేంద్రయిత్యాదులయందు నిరిక్షుడ కుతూహల ముట్టిపడువట్లు కల్పించకలడు

మైన చెప్పబడిన అంశములోనాళ ఏకాంకికను అభినయ యోగ్యంగా రచిం

(మిగతా 6వ పేజీలో)

సాహిత్యం-ఏకాంకిక

సాహిత్యం యొక్క అనేక రూపాలలో కవిత్వం, నాటకం, నవల, కథానిక మొదలగునవివున్నాయి. ఏకాంక, సాహిత్యంలో నూతన ప్రక్రియ సాహిత్యాలలో ఈ అంగం యొక్క విశాలం మిగతా అంగాలతో పోల్చిచూస్తే కొంతలో అల్పస్వల్పంగానే అగిపించినవి చెప్పవచ్చు. కాని దీని ప్రగతి చాల త్వరితంగా జరిగింది అందువల్లనే ప్రపంచంలోని అన్ని సమృద్ధిమైన సాహిత్యాలలోను ఏకాంకికల రచన ఈనాడు జరుగుతోంది దృశ్యకావ్య మగుటవలన దినప్రతివాద గద్యంయొక్క మిగత అంగాలకంటే ఎక్కువ ప్రదర్శన యోగ్యమగుటవల్ల ఇది సామాన్యులనుకూడా ఎక్కువ ఆకర్షిచగలుగుతోంది నాటకాదికావలసిన అన్ని అంశాలను కలిగివుండి మరికొన్ని ముఖ్యమైన అంశాలను అదికంగా కలిగి ఉండటంవల్ల ఏకాంకిక నాటకంకంటే ప్రశస్తమైనది అని చెప్పవచ్చును. మనుష్యుడు అల్పసమయంలో తన సాహిత్య కృతిద్వారా మనోరంజనం పొందగలుగుతున్నాడు ఈ కారణంవల్లనే నేటివ్యస్త వాతావరణంలో కూడ ఈ సాహిత్యాంగం విరివితరం జనప్రియమౌతూఅభివృద్ధి పొందుతున్నది రంగస్థలం మీద నేడు నాటకాలంకంటే ఏకాంకిక ప్రదర్శనమే ఎక్కువగా ఉండటం గమనించదగ్గ విషయం.

నిరంతరం ఈ విధంగా వికసించుచున్న ఏకాంకికను పరిభాషలో బంధించటం అసాధ్యం కాదేమో కాని కష్టసాధ్యమని మాత్రం ఒప్పుకొనక తప్పదు.

"ఒకేఘటనలో పాత్రమైనన్ని తక్కువ పాత్రలద్వారా, కార్య, కాల, స్థల సంకలనము పాటిస్తూ కౌతూహలం సంక్షిప్తం స్పష్టంగా, చరమావస్థవరకు వికసించు చేసి నాటకీయ సన్నివేశంతో అంతమొందించబడే సాహిత్యపు సాకారరూపమే ఏకాంకిక" అని చెప్పవచ్చును.

నాటకం, నవల కథానికలవలెనే ఏకాంకిక కూడ కొన్ని లక్షణముల ఆధారంగా రచింపబడుతుంది. ఈ లక్షణాల పోషణ ఏకాంకికలో ఎంతైనా అవసరం.

1. ఒకే ఘటన
2. ఆ ఘటన కుతూహలం పెంచయించుకొనిచరమ సీమ వరకు చేరుట.
3 దానిలో అప్రధానమైన పాత్రలకు తావులేక పోవుట.
4. పాత్రలు తక్కువగా కథకు అవసరమైనవే వుండుట అంతస్సంఘర్షణ

ఏకాంకి కాలక్షణముల విశ్లేషణ ఈ క్రింది విధ గా జేయవచ్చును.

1 కథావస్తువు :- నవల, కథానికల కథావస్తువులో కలభేదమే నాటకం ఏకాంకికలోనిలదు. నిజానికి నాటకం ఏకాంకికను జీవితపు అనుకృతి అని చెప్పవచ్చును ఏకాంకిక కథావస్తువు మానవజీవితం ఎంత సహజత్వంతో కూడు కొని వుంటుందో అంత సహజత్వంతో కూడు కొనివుండాలి కాంట్టి ఏకాంక రచయిత జీవితంలో సంభవించే మార్మిక ఘటనలను తన రచనలనకు కథావస్తువుగా ఎన్నుకొనవలెను ఏకాంకిక కథ చిన్నదిగా వుండవలెను. నాటకం రచయితకున్నట్లు ఏకాంకిక రచయితకు తన మనోగత విషయం విస్తృతగా వర్ణించు అవకాశం వుండదు. విస్తృతమైన వర్ణనకు అవకాశం లేకపోవుటవలన ఏకాంక రచయిత ఏ విషయం వర్ణించ వలెనన్నా చిన్నగా వర్ణించవలసివచ్చుటచేత వ్యర్థమైన సంభాషణలకు తావు దక్కదు అందువలన పాత్రమైనన్ని తక్కువ పాత్రలతో మనోగత విషయమును చెప్పవలసిన అవసరం ఏకాంకిక రచయిత మీద వున్నది ఏకాంకికలో ఎన్ని తక్కువ పాత్రలుంటే అంత సఫలమైన ఏకాంకిక అగలదని పెక్కు మంది విద్వాంసుల అభిప్రాయము పాత్రలను వ్యష్టిచేసునపుడు ఏకాంక రచయిత ఈ క్రింది విషయములను దృష్టిలో ఉంచుకొనవలెను.

అం

ఈవారం గ్రహబలం

19-1-1964 మొదలు 25-1-1964 వరకు

గ్రహస్థితి

మిథునంలో రాహువు ధనస్సులో బుధ, శుక్రులు మకరంలో రవి, కుజ శనులు కుంభంలో శుక్రుడు మీనంలో గురువు కుంభ మీన మేష, వృషభాలలో చంద్రుడు

మేషం

(అశ్వని భరణి కృత్తిక 1)

మీ స్వంత విషయాలకే కాక ఇతరుల ప్రయోజనాన్ని గురించి ఎక్కువగా కృషి చేస్తారు మీ ప్రయత్నాలు కొంత వరకు ఫలించిన మంచిపేరుతెచ్చుకుంటారు అందరికీ అనుకూలంగా ఉంటారు శాంతంగా పనులకు మనుష్యులను పెంచుతారు ఐశ్వర్యారోగ్యము. కమీషన్ వేరాలు తృప్తిగా సాగుతాయి మాతృవ్యయములను కలుపుకుంటారు లలిత కళలయందు విద్యావ్యాసంగాలలోను ఆసక్తి పెరుగుతుంది కొందరు అసూయాపరులున్నా వారి వల్ల వచ్చే నష్టాలుండవు కుటుంబపెద్దల ఆరోగ్యం బాగుండదు బంధు నష్టవార్తలు వినవచ్చు. ఉద్యోగ విషయాలకు గురించి అధికారులను కలుసుకుంటారు. ఆర్థిక ఇబ్బందులుండవు అందరికీ సంతోషపరచడానికి డబ్బు ఖర్చుచేస్తారు వృత్తి వ్యాపారాలు గౌరవప్రదంగా నడిచిపోతాయి. ఉద్యోగంలో స్థానమార్పు కలిగే అవకాశాలున్నవి.

వృషభం

(కృత్తిక 2,3,4,రోహిణి మృగశిర 1 2)

మీరు తలపెట్టిన పనులు నిర్విఘ్నంగా పూర్తవుతాయి మీ చర్యలను కొన్నింటిని కుటుంబంలోవారు ఆక్షేపణ చేస్తారు పదిమందిలో మీమాటకు విలువపెరుగుతుంది, కుటుంబ చికాకులు, అనారోగ్యాలవల్ల ఎక్కువఖర్చు అయ్యే గడువులవల్ల పోతాయి. ఉద్యోగంలో స్థానమార్పు కలిగే అవకాశాలున్నవి.

మిథునం

(మృగశిర 3,4,ఆరుద్ర పునర్వసు 1 2,3)

మీరు చక్కటి ఆలోచనలు చేస్తారు. ఆరోగ్యం అర్థబలంకూడా ఉంటుంది. ఇతరుల ప్రోత్సాహాన్ని ఇస్తారు కాని మీకు తెలియకుండానే కొన్ని అనుమానాలు కొద్ది అనారోగ్యాలు. కారణంగా దేనియందు ఉత్సాహం చూపలేక పోతారు. కుటుంబ విషయాలలో మీరు ఊహించినవన్నీ అమరవు రావలసిన బాకీలు వసూలానికి చేతికందవు అనుకొని అప్పులు చేసి పడడంవల్ల ఋణాలు తీసుకోవలసి వుంటుంది ఎన్ని ఇబ్బందులు పడుతున్నా ఇరుగుపొరుగువారు బాధపడుతూ ఉండలేక డబ్బు సహాయం చేస్తారు. కొందరివద్ద సాక్షి సంతకాలు పెట్టవలసి వస్తుంది. లలితకళలు, సినిమాలకు సంబంధించినవారికి నూతన అవకాశాలు కన్పించుచుమ. పై అధికారులను ఆకట్టుకుంటారు. ఇతరులకు సహాయం చేయడం వల్ల కుటుంబంలో ఆనందం కలుగుతుంది. ఇతరుల ఆదాయం కలిగి పోతుంది. ఉద్యోగం గౌరవంగా సాగిపోతుంది.

కర్కాటకం

(పునర్వసు 4 పుష్యమి, ఆశ్లేష)

మీ ఓర్పు నిదానాలు మీకు అనుకూలమవని చేస్తాయి పెద్దల ఆదరాభిమానాలు సంపాదిస్తారు అందరికీ తలలో నాలుకలా మెలగి మీ పనులు జరిపించుకోవడంతోపాటు మీ స్నేహితులకు కూడా సహాయం చేయగలుగుతారు, వివాహాలలోను కోర్టు కచ్చేరీలలోను మీకు దురుండదు దేవతా దర్శనం చేస్తారు భూములు గృహములను రిచి లోగడ కల్గిన ఆదాయం తొలగిపోతుంది అనుకొని డబ్బు చేతికందుతుంది. శత్రువులు మిత్రులవుతారు స్త్రీల సలహాలు మీ అభివృద్ధికి తోడ్పడతాయి ఆరోగ్యాలు బాగుంటాయి యాత్రలు వాహనములు అభివృద్ధి పొయత్నములు దూరం నుంచి వచ్చిన జాబులు వార్తలు కొద్ది కొద్దిగా కలుగచేయుమ వృత్తి వ్యాపారాలలో అనుకూల మార్పులు వచ్చును. ఉద్యోగ ప్రయత్నాలు కలసి వస్తాయి

సింహం

(మఘ పుబ్బ ఉత్తర 1)

వ్యవహార విషయాలలో మీ పట్టుదల కొంత వరకు అవసరమని కనిపిస్తుంది ప్రతీకూలతలు వేసే ఎత్తులకు పైఎత్తువేయకపోతే అపకారం జరుగు అవకాశాలున్నవి. వచ్చేవరకు ఏ ప్రయత్నాలు చేస్తున్నారో అవన్నీ మీకు మిత్రులవల్ల తెలుస్తాయి అందువల్ల ముందుజాగ్రత్త పడడానికి వీలుంటుంది. ధనానికి సంబంధించిన విషయాలను గురించి బాధ్యత వర్గతోను మిత్రులతోను సంప్రదింపులుజరుపుతారు ఆర్థిక ఇబ్బందులు కలవు ఖర్చులుమాత్రం విపరీతంగా పెరుగుతాయి చందాలు ధర్మాలు ఇస్తారు భార్య ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూచుకోడి భాగ్యాదాయాలు రావచ్చు ఎవరతోగానితోందరగా మాట జారకండి వృత్తి వ్యాపారాలు క్రమానుబద్ధంగా సాగిపోతాయి ఉద్యోగంలో అధికారుల సాహచర్యాలు పెరుగుతాయి 22 తేది లలో ప్రయాణమనివలున్నవి.

కన్య

(ఉత్తర 2, 3 4 హస్త, చిత్త 1, 2)

అప్పుడప్పుడు అనవసరంగా ఉద్రేకం తెచ్చుకుని ఇతరులను నిందించి మీరు నిందపడతారు. విరుద్ధాహారం పెరుగుతుంది పనులయందు ఇతర ఆటంకాలు పోతాయి లేనిదే ముందుకు పోలేక పోతారు బంధువుల ఆరోగ్యాలు బాగుండవు వారికి సేవచేయవలసి ఉంటుంది. ఆర్థికంగా చెప్పుకోతగిన మార్పులు కనిపించక పోయినా అవసరాలకు విరుద్ధాట్ల జరుగుతాయి క్రమపుట అధికంగా ఉండుటవల్ల మీలోగ్యము తప్పిగా ఉండదు పోవద్దు విద్యార్థులకు ప్రతికూలత పనిచేసిన వారికి శ్రద్ధతగుతుంది అధికారులతోను పోలీసులతోను వ్యక్తులతోను సమయ సందర్భాలు గమనించి వ్యవహరించాలి భూములు స్థిరాస్తికి సంబంధించిన పనులు సక్రమంగా పాగిపోతాయి వృత్తి వ్యాపారాలు గౌరవంగా నడిచిపోతాయి ఉద్యోగం తొందరపాటు పనికిరాదు మాటకారితనం చూచుకోడి లైంగిక సౌఖ్యం విసుగుదల పెరుగుతుంది

తుల

(చిత్త 3 4, స్వాతి, విశాఖ 1 2 3)

మిత్రుల సలహాలు అంతవరకు వ్యయమైనా ఆలోచించుకోవాలి. కొందరు వారి స్వలాభాలకోసం మిమ్ములను కార్యక్షేత్రంలోని పనులు పనులు పనిచేయించుకోవాలని చూస్తారుంటారు. అందువల్ల ఎవరి స్వభావం ఎలా టిది. అవసరాలు ఎటువంటివి, అదులో మీరు నిర్వహించవలసిన పాత్ర ఎంత వరకు అవేది ఆలోచించకుండా తొందరపడకండి. వ్యవహారరంగంలో అనుకూలతలుంటాయి, వాహనములు, యంత్రములవల్ల లాభపడతారు ఇంజనీరింగు మిలిటరీ సంబంధించిన వ్యక్తులకు అభివృద్ధితోపాటు సాహచర్యం కలుగు అవకాశాలున్నవి అనుకున్నడబ్బు చేతికందుతుంది. వివాహాది శుభకార్యాలోచనలు చెరువేరుతవి కుటుంబంలో వృద్ధుల ఆరోగ్యం బాగుండదు వృత్తి వ్యాపారాలు మర్యాదగా సాగిపోతాయి. ఉద్యోగం చక్కగా నిర్వహించగల్గుతారు.

వృశ్చికం

(విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)

గ్రహబలం బాగుంది. మీ పనులు సక్రమంగా నడిచిపోతాయి. అప్పుడప్పుడు కార్యనిర్వహణలోనికు ఇతరులతో సమయోచితంగా నిష్ఠూరంగా మాటాడవలసి ఉంటుంది. అది కేవలం కాలాన్నికి మేలానని మీమనసులో ద్వేషభావాలుండవు మీ గుణం అందరూ అర్థంచేసుకొని గౌరవిస్తారు. అదాయవృద్ధికి లేపే ప్రయత్నాలు కలిసివస్తాయి స్వేచ్ఛు లేపన్, కమీషన్ వేరాలు లాభిస్తాయి. గృహనిర్మాణాదిప్రయత్నాలు,వ్యవహారాయువునకులుచురుకుగాసాగుతాయి కాంట్రాక్టు పనులకు మనస్సులను పెంచుతారు. లలితకళలు, సినిమాలకు సంబంధించినవారికి నూతన అవకాశాలు కన్పించుమ. పై అధికారులను ఆకట్టుకుంటారు. ఇతరులకు సహాయం చేయడం వల్ల కుటుంబంలో ఆనందం కలుగుతుంది. ఉద్యోగం గౌరవంగా సాగిపోతుంది.

ధనుస్సు

(మూల పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)

మీ సాత్విక స్వభావము ఒకప్పుడు మీకు హాని కలుగచేస్తుంది ముఖప్రీతి మాటలతో మిమ్ములను మెత్తవరచి మీ చేతచాకిరి చేయించుకోవేవారు ఒకరిద్దరు తయారవుతారు. మాట ఇస్తే ఇచ్చి తీరుగుండదు. దానిని నిలబెట్టుకొనుటకు ఎన్ని కష్టనష్టాలైనా నష్టపడుతుంది చివరికు కార్యము సాధిస్తారు. ఇతరుల పనులవల్ల మీస్వాతంత్రతలు కుంటుపడుతాయి కొన్నిపనులు సగములోనే నిలుపవలసిన పట్టవడతారు ఆరోగ్యం బాగుంటుంది త్రివ్రపట ఎక్కువగా ఉంటుంది. బాకీలు వసూలవుతాయి అధికారులను తృప్తిపరచడానికి డబ్బు ఖర్చుచేస్తారు. ఆస్తిపాస్తులకు సంబంధించిన పనులలో అనుకూలతలుంటాయి. శుభకార్యాలోచనలు సుముఖంగా నెరవెరుతాయి. వృత్తివ్యాపారాలు ఆడంబరముగా సాగుతాయి. ఫలితం అంతగా తృప్తిగా ఉండదు ఉద్యోగంలో తిరిగి ఉండదు.

మకరం

(ఉత్తరాషాఢ 2,3,4 శ్రవణం, ధనిష్ఠ 1 2)

కొన్ని బాధలు హాటంతట అవి వస్తూ ఉంటాయి కొన్ని మీరు కల్పించుకుంటారు. అలసుమత్తులతో పేచీలు వాగ్వాదాలు వస్తూఉంటాయి ఉష్ణాధిక్యంవల్ల జ్వరాది పీడలు, ప్రయాణాలలో గాయాలు వస్తాయి జాగ్రత్తగా ఉండవలసినవున్నవి. మనసు ప్రశాంతత లేక ఒకటి అనుకొని ఇంకొకటి చేస్తారు.20 21 తేదీలలో మీపరిస్థితులు కనిపెట్టి ఆప్పుడు ప్రోత్సాహంతోపాటు సహాయం చేస్తారు దానితో కొంత ధైర్యం ఉత్సాహం కలుగుతుంది కూర్పుగృహనిర్మాణములనుంచి ఆశించినవలిశాలు పొందలేరు పోలీసు వ్యాయాలకు సంబంధించిన వారికి నిరీక్షణ కడు కుటుంబంలో శుభ పుణ్యకార్యాలోచనలు అనుకూలించును దూరదేశంనుంచి సంతోషవార్తలందుతాయి వృత్తి వ్యాపారాలను గురించి అనుమానాలు కల్గుతాయి. ఉద్యోగం ప్రశాంతంగా సాగిపోతుంది.

కుంభం

(ధనిష్ఠ 3, 4 శతభిషం, పూర్వాభాద్ర 1, 2 3)

ప్రతీవిషయం ప్రారంభంలో శ్రమ ఆందోళన కల్గి చివరకుగా సర్దుకుంటాయి ముఖస్తుతి మాటలను నమ్మి మోసపోయే అవకాశాలున్నవి డబ్బు పొదింతే ప్రయత్నాలు మితముగా ఉండేటట్టు చూడండి దురాశకు పోయి లేనిపోని చిక్కులలో తగులుకునేసూచనలున్నవి ఆటుపంటి సమయాలలో వచ్చరులు ఎవరికి వారు తప్పుకుంటారు స్నేహితులేవ్ లాభి చదు కుటుంబంలో ఇబ్బందులు లేకుండా ఆనందంగా గడిచిపోతుంది బంధువుల శుభపుణ్యకార్యాలలో పాల్గొంటారు. స్థిరాస్తికాంట్రాక్టులకు సంబంధించిన ప్రతిబంధకాలు తొలగిపోతాయి విద్యావ్యాసంగాలలో శ్రద్ధపెరుగుతుంది ప్రయాణాలు చేయడము మంచిదికాదు పిల్లల ఆరోగ్యం తృప్తిగా ఉండదు వృత్తి వ్యాపారాలలో చెప్పుకోతగినంత ప్రోత్సాహముండదు ఉద్యోగం విసుగుదల కల్గిస్తుంది

మీనం

(పూర్వాభాద్ర 4 ఉత్తరాభాద్ర రేవతి)

మీకు కావలసిన ముఖ్యమైన హితుల గొప్ప అభివృద్ధి కనిపిస్తుంది దానితో మీకు స్థైర్యం. ఉత్సాహం కలుగుతుంది కుటుంబంలో ఆనందపరంపరాలు ఉంటాయి దనవృద్ధి మీ అంచనాకు మించి ఉంటుంది రెండుమూడు విధములుగా డబ్బు చేతికి దుతుంది విందులు వినోదాలు కొంతకు ఎక్కువగా ఖర్చుచేస్తారు. మీకు కావలసింది పదిమంది మిమ్ములను పొగడటమే విద్యార్థులకు సంబంధించిన వారికి ఉత్సాహము కలుగుతుంది ప్రాతఃకాలకు అగ్నిమాంద్యం కలుగుతుంది శరీరం అనారోగ్యం చేస్తుందేమోనని అనుమానపడతారు ఆహార విహారాదులలో మితంగా ప్రవర్తించడం మంచిది బంధువులతో మెలకువగా ఉండం అవసరం గురువులవంటి పెద్దలదర్శనం ఆధ్యాత్మికచింతనలకిస్తుంది వృత్తివ్యాపారాలలోచిక్కులు కనిపిస్తాయి.ఉద్యోగంగౌరవంగా నడిచిపోతుంది.

మీ ప్రశ్నకు జవాబు

కా శి (రామ్ నూరు) సంవత్సరాదిలో వివాహము, స్థిరపరచనము ప్రాప్తించును.

వే. రె కుమార్ పల్లి) బాల్యమాత్రములలో గృహస్థులాగోతున్నారు.

ఎస్ కె లిం. మూ మారెడ్ పల్లి) సినిమా కలలుకని మనసు పాడుచేసుకోండి.

అం వ శా (గుంటూరు) భూములు కొద్ది కాలంలో అమ్ముడుపోతాయి.

జి.ఎల్.సి (మహబూబాబాద్) సంవత్సరాదిమంచి మనసుమారి దాంపత్యసుఖం పొందుతారు

జ. వెం రా (గోపామహల్) జ్యోతిషశాస్త్రమందు విద్యావమేళాడు చేస్తుంటారు. వ్యాపారాల వ్యత్యాసమే కాని లోగడ చెప్పిన పరిణామాలు జరుగుతాయి.

వి. పా రా (వీదరీ) జూన్ లోపల స్థానచలనము అవకాశములున్నవి తూర్పు దక్షిణ దిశకు మారవచ్చు 1964 లో చేతబాధివృద్ధి, మనస్థిమితం కల్గును.

వ్యా. ల రా (వంగపట్ల విద్యాశాలలో స్థిరపడతారు. ఫ్రెంచి భాష అభ్యసనపుతుంది.

బి. వి. పి శా (పాతగుంటూరు) పత్రి సెప్టెంబరుకు ధనవృద్ధి కనిపిస్తుంది.

శంకరయ్య (విలిత్పూర్) మూడు మాసములలో వివాహప్రాప్తి.

పి వ శి. (కరీంనగరం) ఇంట్లోనేఉన్నది పాలసీ దొరుకుతుంది.

త్రి. ము శ (నిడిగొండ) యీ సంవత్సరం అనుకూలమౌతుంది.

ఇ. జే (నిడుబ్రోలు) ఉపాధ్యాయవృత్తి అనుకూలిస్తుంది. స్వాస్థపుతారు.

పు వి సా (చెర్ల భామ్మపల్లి) యీ సంవత్సరం విద్యాభివృద్ధికి, కొత్తయి నింగుకు కాగుంది

వి పు టో (చిక్కడిపల్లి) మీ పుట్టిన తేది 10-4-1946 మీ 19 వయసులో గవర్నమెంటు ఉద్యోగములో చేరుతారు వివాహము సామాన్య కుటుంబములో జరుగుతుంది

కె. ద నంద (విజయవాడ) స్వాస్థపుతారు. వివాహం 21 వయసులో.

జ ప్ర దే (బూజుమారు) మార్చిలోపల పూర్ణఆరోగ్యము చేకూరుతుంది.

వి వ. దే (శతిగరము) 16 వయసులో వి. బలబుషేవిచ్ ప్రెస్టే మండలం కోబ్రివ్స్కా జిల్లాలోని మజ్రోరీ గ్రామంలో 1900 లో జన్మించినారు 1925 లో ప్రాచ్య విజ్ఞానసంస్థలో పట్టభద్రులై అప్పటినుండి భారతవిద్యాధ్యయన రంగంలో కృషిసల్పుతున్నారు గత పదినంవత్సరాలుగా సోవియెట్ దేశ విజ్ఞానశాస్త్ర విపత్తుయొక్క ఆసియా ప్రజావిజ్ఞాన సంస్థలో భారతశాఖకు అధిపత్యం వహిస్తున్నారు

వీరు భారతదేశ చరిత్రగురించి వందకు పైగా వ్యాసాలను ప్రకటించారు, ప్రొఫెసర్ ఎ ఎమ్ ద్యకోవ్‌తో కలిసి "ఆధునిక భారతచరిత్ర" అనే ఒక సంపుటికి సంపాదకత్వం వహించారు ఇది త్వరలో ఇంగ్లీషులో కూడా ప్రకటింపబడుతుంది

ప్రాచ్యవిజ్ఞాన 26 వ అంతర్జాతీయ మహాసభలో పాల్గొంటున్న బలబుషేవిచ్ యీ దిగువ వ్యాసాన్ని చదివారు:

పాశ్చాత్య విజ్ఞానవేత్తల మహాసభలు యెప్పుడుజరిగినా సోవియెట్ దేశ భారత విద్యాధ్యయన వేత్తలు వాటిలో పాల్గొంటూ భారత విద్యాధ్యయన రంగంలో తాము జరుపుతున్న కృషిని గురించి భారతచరిత్రకు సంబంధించిన కొన్ని సమస్యలపై తమ వ్యాఖ్యానాలు చేశారు తమ విదేశీ సోదరులకు తెలియజేయటం ఒక పరిపాటి అయిపోయింది. మ్యూనిచ్‌లో జరిగిన ప్రాచ్య విజ్ఞాన శాస్త్రవేత్తల 24 వ అంతర్జాతీయ మహాసభల మా. మాస్కోలో జరిగిన 26 వ అంతర్జాతీయ మహాసభలో మాయిలాంటి వ్యాసాలు చదువబడాయి.

ఈ మహాసభల అనంతరం సోవియెట్ దేశ భారత విద్యాధ్యయన వేత్తలు ఇంకా విస్తృతంగా పరిశోధనలు జరిపారు సోవియెట్ దేశ భారత విద్యాధ్యయనవేత్తలు భారతదేశ ప్రాచీన అధునాతన ఆర్థిక చారిత్రక సాంస్కృతిక సమస్యలను గురించి పరిశోధనలు జరుపుతున్నారు.

భారతదేశంలో వలస పెత్తందారీ విధానంరద్దుకు దారితీసిన చారిత్రక పరిణామాల ప్రాముఖ్యాన్ని, స్వాతంత్ర్యసిద్ధి అనంతరం ఆక్రమవస్తున్న మార్పుల పరిణామాల ప్రాముఖ్యాన్ని గుర్తించుట మూలంగా ఆధునిక సమస్యల గురించి కూడా పరిశోధనలు జరుపబడుతున్నాయి.

ఈమధ్య వ్యాసంలో సోవియెట్ దేశములో భారత విద్యాధ్యయన రంగంలో జరుగుతున్న పరిశోధన లన్నిటిగురించి వివరించటం సాధ్యంకాదని చెరోచెప్పనవసరము లేదు, కాబట్టి భారతచరిత్రకు సంబంధించిన కొన్ని విషయాలగురించే యిక్కడ వివరిస్తాను

చరిత్ర సామగ్రి

సోవియెట్ దేశ మధ్యఆసియా రిపబ్లిక్‌లలో ప్రాచీన భారతదేశచరిత్రకూ సంస్కృతికి సంబంధించిన పురావస్తు అవశేషాలు అభివృద్ధిచేయాలాముఖ్యమయిన విషయము భారత ప్రజలకూ, మధ్యఆసియా ప్రజలకూ ప్రాచీనకాలములోనన్నా హితమైన సాంస్కృతిక సంబంధాలు పుటపడ్డాయని యీ పురావస్తు అవశేషాలు తెలియజేస్తున్నాయి ఈ సందర్భంలో తాష్కెంట్ పురావస్తు శాస్త్రజ్ఞుడు ఎల్ అల్యామ్ తాగ్-తిపే అనే చోట కనుగొనిన విషయాలను గురించి మొదటగా చెప్పవలసివుంటుంది ఆయన బర్బెట్టు పెరుదులమీద ప్రాస్త్రీలిపిలో ప్రాయబడిన అనేక భారతీయ పదాలను కనుగొన్నారు అని బౌద్ధమతానికి సంబంధించిన రచనలని ప్రాథమిక పరిశోధనలవల్ల వ్యక్తమవుతున్నది సోవియెట్ పండితులు యీ పత్రాలను చదివి వివరాలు తయారు చేస్తున్నారు ఈ పత్రాలు ప్రకటు భాషా పండితులకు కూడా పంపబడ్డాయి జాంగ్-తిపే పత్రాలు ప్రాచీన కాలంలో భారతదేశం, మధ్యఆసియాల మధ్య వుంటూవచ్చిన సాంస్కృతిక సంబంధాలగురించి మధ్యఆసియాలో బౌద్ధమతం యెవిధంగా యెప్పుడు ప్రచారంలోకి వచ్చిందన్న విషయాన్నిగురించి చాలా సమాచారాన్ని చేకూర్చగలవని భావించబడుతున్నది.

లెనిన్‌గ్రాడ్ పురావస్తు శాస్త్రజ్ఞుడు బి స్తవిస్కీ కరన్-తిపేపద్ద తత్వశాలలో కనుగొన్న పాత్రలపై బ్రాహ్మీ ఖరోష్ఠి లిపులలో ఉన్న రచనలుకూడా చాలా ముఖ్యమైనవి ఇవి కుషాన్ కాలంలోనాటివిగా భావించబడుతున్నవి ఇటీవలి సంవత్సరాల్లో మధ్య ఆసియాలో పాల్గొన్న భారతచరిత్రకారు సంబంధించిన యింకా అనేక విషయాలు కనుగొనబడ్డాయి భావర్జెంలో ఎస్. పి జాల్తోవ్ వియంతిశెంట్‌లో ఎ ఎల్

వి. బలబుషేవిచ్

దెలినిస్కీ త్రవ్వకాలు జరిపి కనుగొన్న విషయాలు చాలా ముఖ్యమైనవి.

సోవియెట్ దేశ భారత విద్యాధ్యయన వేత్తలు ప్రాచీన భారతచరిత్ర గురించి జరుపుతున్న పరిశోధనల విషయ లో "ఆర్యుల దండయాత్ర" అనబడే విషయం గురించి జరిగిన పరిశోధనల గురించి చెప్పవలసివుంటుంది

ఈ మధ్యకాలంలో భారతీయపండితులూ మధ్య ఆసియాలో సోవియట్ పండితులూ జరిపిన పరిశోధనలను ఆధారంగా చేసుకొని జి ఎమ్ బోంగార్డ్-లెవిన్ "ఆర్యుల భారత దేశ దండయాత్ర"కు సంబంధించిన కొన్నిఅటిల సమస్యపై తన అభిప్రాయాలను తెలియజేశారు కొన్ని విషయాల్లో యితర పండితుల అభిప్రాయాలతో యేకీభవిస్తున్నవారి అభిప్రాయాల్లోని ముఖ్యాంశాలు యివనిచెప్పవచ్చును(ఆర్యులు భారతదేశానికి ఒక్కముక్కగా రాలేదు అనేక సంవత్సరాలపాటు దాదులు జరుపుతూ అనేక ముఖాల్లో భారతదేశానికివచ్చారు. (ఆ) క్రీస్తుకు పూర్వపు 17 16 శతాబ్దాలకు చెందిన హరప్పా నాగరికత అంతరించటానికి ప్రధానకారణం అంతరగిరకారణాలే అంతేగాని వేదకాల ఆర్యుల దండయాత్రల మూలంగా మాత్రంకాదు.

పెట్టుబడిదారీ సంబంధాల పొటమరింపు

భారతదేశ మధ్యయుగపు చరిత్రకు సంబంధించినంతవరకు సోవియెట్ దేశ భారత విద్యాధ్యయన వేత్తలు జరిపిన పరిశోధనలు ముఖ్యంగా 17-18 శతాబ్దాలనాటి భారతదేశ సాంఘిక - ఆర్థిక పరిణామ సమస్యలగురించి కొనసాగాయని చెప్పవలసి వుంటుంది. వీరి శోధనా ప్రొఫెసర్ ఐ.ఎమ్. కైస్నర్, ఎల్.వి ఆలయేవ్, ఇ.ఎన్. కమరోవ్స్కి వి. ఐ. పావ్లోవ్, ఎ ఐ విజెరోవ్ తదితరులు జరిపిన పరిశోధనలు భారతదేశ మధ్యయుగపు చివరిరోజుల్లో అభ్యుదయకర పరిణామాలే జరుగలేదనీ. ఆర్థిక వికాసత, రాజకీయ సంకుల పరిస్థితి విలయతాండవం చేస్తుందేవనీ ఉన్న ఒక వాదన పరిశోధన రుజువుచేస్తున్నాయి. వాస్తవానికి, ప్యూడల్ సమాజచట్రంలో కొనసాగే చారిత్రక పరిణామాలను ప్రతిఫలించే ముఖ్యమైన సాంఘిక, ఆర్థిక మార్పులు 17-18 వ శతాబ్దాల్లో కొనసాగాయని సోవియెట్ పండితులూ, కొందరూ భారతీయ పండితులూ చేసిన పరిశోధనలు తెలియజేస్తున్నాయి. మొగల్ సామ్రాజ్యం క్షీణించిపోతున్న పరిస్థితులలో, దేశం అనేక పాళ్ళాలలో అరాజక పరిస్థితి యేర్పడినప్పటికీ యీ మార్పులు వచ్చాయి. విదేశీయోగవస్తూత్పత్తి, డబ్బు సంబంధాలు పొటమరించాయి. ప్రభుత్వ ప్యూడల్ యాజమాన్యం స్థానంలోకి వ్యక్తిగత యాజమాన్యం వచ్చింది. గ్రామీణ స్వయంక్రమంగా తన స్వయంపమృద్ధిని కోల్పోతూవచ్చింది ధనికవర్గం ఆస్తిత్వంలోకి రాసాగింది. పెట్టుబడిదారీ సంబంధాల చిహ్నాలయిన కళాకారం, వస్తూత్పత్తి సంబంధాలు దేశపు అనేక ప్రాంతాలలో హస్తకళాపరిశ్రమలలో ప్రారంభమయ్యాయి మొగల్ సామ్రాజ్య శిథిలాలపైన యేర్పడిన వేరువేరు ప్యూడల్ ప్రభుత్వాలు దేశంలోని కొన్ని జాతులను సమైక్యపర్చాయి. కాని బ్రిటిష్‌వారు భారతదేశాన్ని ఆక్రమించుకొని దోచుకొనటం ప్రారంభించిన తర్వాత యీ పరిణామాలకు విచ్ఛిత్తి కలిగింది

జాతీయశక్తుల విజృంభణ

సోవియెట్ పండితులు భారతదేశ ఆధునిక చరిత్ర అధ్యయనంపట్ల ప్రత్యేక శ్రద్ధను చూపుతున్నారు. వారి పరిశోధనలలో వలస పెత్తందారీ పాలన ఫలితంగా భారత ప్రజల ఆర్థిక, సాంఘికజీవితం యెలా విచ్ఛిన్నమయిపోయింది, వలసపాలనకు వ్యతిరేకముగా జాతీయశక్తులు యెలా విజృంభిస్తూవచ్చింది నిరూపించబడింది. 1960లో ప్రకటింపబడిన "ఆధునిక కాలపు భారత చరిత్ర" అనే ఒక వ్యాససంపుటిలో సోవియెట్ దేశ భారతవిద్యాధ్యయనవేత్తలు యీ భావాలను ప్రముఖంగా వ్యక్తంచేశారు జాతీయ విముక్తి ఉద్యమంలో భారతదేశ సామాన్యప్రజలు నిర్ణయాత్మకమైన పాత్రను యెలా నిర్వహించారో యీగ్రంథం వివరిస్తుంది విదేశీ పాలనకు వ్యతిరేకంగా జరిగిన 1857-59 తిరుగుబాటుకూ రైతుతిరుగుబాట్లకూ గల సాంఘిక ఆర్థికకారణాలు ఎస్.ఎమ్ గోల్డ్ బెర్గ్ ఎస్ ఎమ్ ఎవిపోవ్ తదితరపండితులు వ్రాసినవ్యాసాలలో వివరించబడ్డాయి

మరికొన్ని వ్యాసాలలో 19వ శతాబ్దం జాతీయవర్గాలు కొనసాగించిన కార్యకలాపాలగురించి 20వ శతాబ్దములో పెద్దయెత్తున విజృంభించిన సామ్రాజ్యవాద వ్యతిరేక ఉద్యమము గురించి తెలియజేయ బడింది 1905-1908 జాతీయ విముక్తిఉద్యమ వాటికి కార్మికులుఉద్యమాలలో యెలాపాల్గొన్నదీ సాగారో వివరించబడింది ఆవాటి పోరాటాలు కార్మికవర్గం జాతీయోద్యమంలో అగ్రగామిగా రావటానికి మార్గం వేసాయి

భారత-రష్యన్ సంబంధాలు

సోవియెట్ దేశ భారతవిద్యాధ్యయన వేత్తలు జరుపుతున్న పరిశోధనలలో భారత-రష్యన్ సంబంధాలు మరొక ముఖ్యాంశము. 17వశతాబ్దపు భారత-రష్యన్ సంబంధాలను తెలియజేసే ప్రాచీన పత్రాలనుంచి ఒకటి ప్రకటింపబడింది 18వ శతాబ్దానికి సంబంధించిన అలాంటి పత్రాలను వుంటే మరొకటి ప్రకటనకు తయారు చేయబడుతున్నది

19వ శతాబ్దం 21వ శతాబ్దారంభములో భారత రష్యాలమధ్య వుంటూ వచ్చిన సంబంధాలకు సంబంధించిన పత్రాల ఆధారంగా ఇ పై. బ్యుస్కైన్ ఒక గ్రంథాన్ని తయారుచేశారు మహాత్మాగాంధీకి లియో టాల్‌స్టాయ్‌కి మధ్య, భారతీయ దేశభక్తులు కృష్ణవర్మ మదామ్ కామాలకూ, సభ్యాగ్రహ సోవియెట్ రచయిత మార్క్సిమ్ గోర్కీకి మధ్య జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలు ఈ గ్రంథంలో చేర్చబడాయి

భారతీయ తత్వశాస్త్ర అధ్యయనం

సోవియెట్ దేశ భారతవిద్యాధ్యయన వేత్తలు జరుపుతున్న పరిశోధనల్లో భారతీయ తత్వశాస్త్రం గురించి జరుపుతున్న పరిశోధనలు మరొక ముఖ్యాంశము ఎకాడమీషియన్లు మెహర్బన్స్కీ ఓడెన్ బర్గ్‌లు ప్రారంభించిన ప్రాచీన భారతీయ తత్వశాస్త్రాన్ని అధ్యయనం చేసే సుపరిచయాన్ని వేటి సోవియెట్ పండితులు యింకా ముందుకు తీసుకొనిపోతున్నారు విరిశృపిఫలితమే 1962లో ప్రకటింపబడిన "భారతదేశ తత్వశాస్త్ర, సామాజిక, రాజకీయదృక్పథాలు" అనే గ్రంథ సమరణ. ఈ గ్రంథంలో భారతీయ తత్వశాస్త్రాన్ని రామ్‌మోహన్ రాయ్ అరవిందఘోష్‌ల సామాజిక-రాజకీయ దృక్పథాలనూ వివరించే వ్యాసాలు వున్నాయి.

రామ్ మోహన్ రాయ్‌ని గురించి ఇ ఎస్. కొమరోవ్ వ్రాసిన వ్యాసంలో భారతదేశ జాతీయోద్యమంలో ఆయన యెలాంటి అభ్యుదయకర పాత్రను వహించారో వివరించబడింది రామ్ మోహన్ రాయ్ దృక్పథాలు పూర్వదేశ సామాజిక వ్యవస్థనేగాక, దేశాన్ని పీడిస్తూ వుండిన వలసపాలనను కూడా వ్యతిరేకించాయి.

జాతీయ సమస్య

పశ్చిమ వ్యవహారాల్లో ప్రముఖ పాత్రను వహిస్తున్న వేటి భారతదేశ పరిస్థితులను సోవియెట్ పండితులు యెత్తి శ్రద్ధతోపరిశీలిస్తున్నారో మేము యిదివరకే తెలియజేశాము

ఈ సందర్భంలో పి ఎమ్ బ్యాళోవ్ వ్రాసిన వేటి భారతదేశంలో జాతీయ అనే గ్రంథం గురించి కొద్దిగా ప్రస్తావిస్తాను భారతదేశంలో అనేక జాతులు వున్నా! ఆజాతులన్నీ జాతీయ సమైక్యత విషయంలో ఆకాంక్షను చూపుతున్నాయని బ్యాళోవ్ వ్రాశారు.

స్వాతంత్ర్య సిద్ధి అనంతరం భాషా రాష్ట్రాల ఉద్యమాలు మరింత తీవ్ర రూపం దాల్చి సంఘటిత రూపాన్నిపొందాయి 1956లో జరిగిన రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ జాతుల సమస్యలను చాలావరకు పరిష్కరించిందని బ్యాళోవ్ అభిప్రాయపడుతున్నారు కాని ఇంకా కొన్ని ప్రాంతాలలో యీ సమస్యలు పూర్తిగా పరిష్కరింపబడలేదు భారతదేశ ఆర్థిక, సాంస్కృతికాభివృద్ధి వెనుకబడి వున్న జాతుల అభివృద్ధికి దారితీస్తుందన్న మాట వాస్తవమే జాతులు స్వయం పాలనకు కోరుతున్నాయన్నంత మాత్రంతో వేరైపోయే దృక్పథాలు పొడసూపుతున్నాయని అనుకోకూడదు.

చారిత్రక పరిణామాలు

సోవియట్ దేశ విజ్ఞానశాస్త్ర పరిశీలనకు చెందిన ఆసియా ప్రజా విజ్ఞాన సంస్థ యీ తవరకూ జరిగిన పరిశోధనలను ఆధారంగా చేసుకొని వాలుగు సంపుటాలలో భారతదేశచరిత్రను ప్రకటించటానికి పూనుకొన్నది. ఆధునిక కాలానికి చెందిన చరిత్రమగురించి రెండు సంపుటాలు అప్పుడే ప్రకటింపబడ్డాయి. మళ్ళీ జరుగబోయే ప్రాచ్య విజ్ఞాన శాస్త్రజ్ఞుల మహాసభనాటికి, అంటే పూర్వపు జాతుల అభివృద్ధికి దారితీసిందన్న మాట వాస్తవమే జాతులు స్వయం పాలనకు కోరుతున్నాయన్నంత మాత్రంతో వేరైపోయే దృక్పథాలు పొడసూపుతున్నాయని అనుకోకూడదు.

చారిత్రక పరిణామాలు

సోవియట్ దేశ విజ్ఞానశాస్త్